

# ఘనం

**సత్యం మందపాటి**

గురూగారూ—ఇంతకీ సినిమా వున్నట్టా — లేనట్టా యివాళ అడిగాడు లీలా ప్రసాద్, రామకృష్ణ రావటం చూసి.

"మన తెలుగు సాంస్కృతిక సంఘం కార్యదర్శిగారిచ్చిన 'ఆహ్వానం' ప్రకారం యివాళ ప్రొద్దున పది గంటలకు ఈ హాల్లో సినిమా వుండాలి మరి—కానీ ఎవరూ యింకా వచ్చినట్టులేదే" రామకృష్ణ అన్నాడు అటూ — యిటూ చూస్తూ.

ఈలోగా ఒక కారు వచ్చి ఆగింది. దాంట్లోంచి అయిదుగురు అందమైన అమ్మాయిలూ, ఒక అబ్బాయీ దిగారు.

"ఈ కేరళదేశంలో తెలుగుసినిమా వేస్తున్నామని తెలిసి, మళయాళ మనోరమలు చూట్టానికి వచ్చినట్టున్నారు గురూగారూ!" అన్నాడు లీలాప్రసాద్ — సన్నగా విజిల్ వేసి.

"ఐ డోంట్ థింక్ సో" సాలోచనగా అన్నాడు రామకృష్ణ, అయిదుగురు అమ్మాయిలకూ వున్న పొడగాటి ఏడు జడలను చూస్తూ.

ఈలోగా ఆ అయిదుగురప్సరసల తాలూకు అబ్బాయి, కౌంటర్లో అడుగుతున్నాడు. హాలువాడు "'మనసారుమయిల్' మళయాళ సినిమా చూడాలంటే మధ్యాహ్నం రెండున్నరకి రండి, ఈలోగా 'తెలుగు' సినిమా చూడాలంటే చూడవచ్చు" అని చెప్పినట్టున్నాడు — ఆ అబ్బాయి వెనక్కి తిరిగి సదరు అయిదుగురు అమ్మాయిలనూ కారులో ఎక్కించుకుని యింకో మళయాళ సినిమాకోసం 'అజంతా' థియేటర్కో, 'కస్తూరి' థియేటర్కో బయల్దేరాడు.

ఆ కారు అటు వెళ్ళగానే యింకో

కాయి లోపలకు వచ్చింది. సుబ్బారావ్, అనుపను దిగారు దాంట్లోంచి

"వాట్! ప్రసాద్ సినిమా వున్నదా ?" అడిగాడు సుబ్బారావ్.

"వున్నట్టే వుంది" అన్నాడు లీలా ప్రసాద్.

లోపలకు వెళ్లి కనుక్కొచ్చినట్టున్నాడు రామకృష్ణ "బాక్సువచ్చిందని అప్పుకుట్టన్ నాయర్ చెప్పాడు ఇంకేమీ ఫరవాలేదు ఇవాళ తెలుగు సినిమా చూడబోతున్నాం" అన్నాడు

"వదయిపోయింది అప్పుడే, యింకా అందరూ రాలేదే!" అన్నది అనుపమా సుబ్బారావ్

"అదే తెలుగువాడి గొప్పదనం. పది గంటలకు సినిమా అంటే పదిన్నరకల్లా టంచనుగా వచ్చేస్తారు!"

హాల్లో పాటలు మొదలు పెట్టినట్టున్నారు— "నావరు కావ్యదేవతే..." అని కమ్మగా పాడుతున్నాడు జేసుదాసు.

మెల్ల మెల్లగా తెలుగు మిత్రులు చేరుతున్నారు

"తెలుగు సినిమా చూసి దాదాపు మూడేళ్లయింది!" అన్నాడు మూర్తి అప్పుడే వస్తూ.

"అదృష్టవంతుడివి—బ్రతికిపోయావ్" అన్నాడు సుబ్బారావ్.

"ఏం బాబూ— ప్రతినెలా మన సంఘం వాళ్లు చూపించే సినిమాలకు రావటంలేదా— తెలుగు సినిమా చూసి మూడేళ్లయిందంటున్నావ్" అడిగాడు లీలాప్రసాద్.

"ఎప్పుడూ ఏదో ఆఫీసు పని తగిలి రావటం కుదరటంలేదు— ఏం చేయను!" అన్నాడు మూర్తి.

"కొయ్యకురా కృష్ణన్‌కుట్టీ— మేము యిక్కడ తెలుగు సినిమాలు వేసే టైములోనే— నువ్వు మళయాళ సినిమాలకుపోయినట్టు దాఖలాలు వున్నాయి— నిరూపించమంటావా?" అన్నాడు చిదంబరం

"నిరూపించనక్కరలేదు యువర్ ఆనర్ వాడు ఒప్పుకుంటున్నాడు!" అన్నాడు ఎ టు జడ్ రావ్ అతని పూర్తి పేరు డి. యస్. ఆర్ యస్ యల్. ఆర్. కె. పి. డి. యస్ యస్ రావ్.


"నేను ఒప్పుకోను" అన్నాడు మూర్తి

"ఒప్పుకోకపోతే ఈసారి మా యింటి కొచ్చినప్పుడు కొబ్బరి నూనెతో గారెలు చేయించి, నీచేతే తినిపిస్తాను రాస్కెల్" అన్నాడు ఎ టు జడ్ రావ్.

"రామకృష్ణగారూ— థాంక్స్ సార్. ఇన్నాళ్లకి మీరు మా పెద్దబాస్ సినిమా తెప్పించారు— మీరు మా అసోసియేషన్‌కి వంద ఏళ్లు సెక్రటరీగా వుండి, ఈ నటుడి సినిమాలే తెప్పించవలసిందిగా చేయమని, ఆ భగవంతుడ్ని కోరుకుంటున్నాను." అన్నాడు చిదంబరం

రామకృష్ణ చిరునవ్వు నవ్వాడు "నీకు సన్మానంచేయిస్తా నుండవోయ్ చిదంబరం ఇంకా వంద సంవత్సరాలు ఈ సినిమాలు చూసేటంత ఓపిక నీకు వున్నందుకు మన తరఫున ఒక బిరుదు కూడా యిప్పిస్తాం" అన్నాడు.

"స్వప్నాడనం— ఎందె స్వప్నాడనం"అని వాణీ జయరాం పాడుతున్న పాట తీయగా




వినిపిస్తోంది లోపల్నుంచి.

దాదాపు రెండు వందల పైనే వచ్చారు జనం.

నెల కోసారి కలుసుకుంటున్నారేమో, అందరూ ఒకళ్ల నొకళ్లు పలకరించుకోవటం. నవ్వుకోవటం అంతా సందడిగా వుంది.

"ఫిబ్రవరిలోనే గుంటూరులో ఎండలు మండి పోతున్నాయి సార్" అంటున్నాడు యజ్ఞనారాయణ

"మీరు మన దేశం వెళ్లారా?— తెలుగు సినిమాలు ఏవేం చూశారు. ముందు అది చెప్పండి!" అడుగుతున్నాడు రాజు.

"డి. వి. యస్. కర్ణ, కురుక్షేత్రంలలో ఏది బాగా పోయిందిట?" అడిగాడు లీలా ప్రసాద్.

"ఆవకాయ యింకా పెట్టి వుండరు!" అంటున్నది మృణాలిని, విశాలితో.

"యింకా పెట్టలేదు — ఏప్రిల్ లో సత్యనారాయణగారు గుంటూరు వెళ్లినప్పుడు, ఆయనచేత పంపిస్తానంది మా అమ్మ" అంటున్నది విశాలి.

"సుప్రభాతం ... సుప్రభాతం..." అని జయచంద్రన్ మెలోడియస్‌గా పాడుతున్న పాటని ఆపేసి, సినిమా మొదలుపెడుతున్నామోచ్ అన్నట్టుగా గంటకొట్టాడు హాలువాడు.


## "మిల్క్ కేక్"

కావలసిన సామానులు .— చిక్కనిపాలు : 3 గ్లాసులు, పంచదార: 2 గ్లాసులు, నెయ్యి: ½ గ్లాసు, బొంబాయిరవ్వ: ¼గ్లాసు.

పై వస్తువులను కొలవటానికి ఒక గ్లాసును కొలత పాత్రగా వాడటం మంచిది.

తయారుచేయు విధము : దళసరి పాత్రలో పైన చెప్పినవన్నీ ఏకంగా కలుపుకోవాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని స్టౌ మీద వుంచి గరిటతో కలుపుతూ వుండాలి. మిశ్రమం గరిట నంటుతూ జిగురుగా వుంటుంది. మిశ్రమమంతా యేకంగా కలసి చిక్కగ ఏర్పడుతుంది. నెయ్యి మీదకు తేలిపోయినప్పుడు, నెయ్యి పూసిన ప్లేటుమీద ఈ మిశ్రమాన్ని గుమ్మరించి ప్లేటంతా సర్దాలి. కొంతసేపు ఆరిన తరువాత మనకు కావలసిన షేపుల్లో బిళ్లలు చేసుకోవాలి. మిల్క్ కేక్ పాలకోవా రుచితో వుంటుంది ముఖ్యంగా గమనించవలసిం దేమిటంటే దీనిని తయారు చేయడానికి నీళ్లు వాడకూడదు. మంట మితంగా వుండాలి.

— ఎస్. భువనేశ్వరమ్మ




అంతేకాదు న్యూస్‌రీల్ కూడా లేకుండా సినిమా మొదలుపెట్టేశాడేమో—లోపల్నించి సైటర్ మ్యూజిక్ లాలూకు శబ్దాలు (సౌండ్ ధ్వనులు) వినబడుతున్నాయి.

"అయ్యో తెలుగు సినిమా చూసేస్తున్నాం!" అన్నాడు మూర్తి ఫాన్ క్రింద సీట్లో కూర్చుని — అతని ప్రక్కనే లీలాప్రసాద్, ఎ.టు.జడ్ రావ్, సుబ్బారావ్ లపుపను, చిదంబరంలు కూర్చున్నారు.

"మా పెద్దబాస్ సినిమా చూస్తున్నాం కనుక ప్రక్కన కామెంట్రీలు మాత్రం ఎవరూ చెప్పవద్దు — గప్ చిప్ సాంబారు బుడ్డిలా సినిమా చూడండి అందరూ" ముందే వార్నింగ్ యిచ్చాడు చిదంబరం.

"గురూ — తెలుగు సినిమా చూస్తుంటే నా నోరు వూరుకోదు మరి — కామెంట్రీ యివ్వక తప్పదు. నీకు యిష్టం లేకపోతే — దూరంగా వెళ్ళి కూర్చో — ఏం తెలిసిందా?" అన్నాడు లీలాప్రసాద్.

"ప్లీ— నోట్ ఆఫ్ యూ కీప్ క్వయిట్— పాట ఏస్తున్నది విననీయండి."

హీరో పల్లెటూరివాడు — సంక్రాంతి కావోలు వచ్చిందిట, ఊళ్ళో ఆడా మగా అందరూ కలిసి డాన్స్ చేస్తూ పాట పాడు తున్నారు. హీరో సంక్రాంతిమీద పాట మొదలుపెట్టి ఆదర్శనాయకుల గురించి కూడా పాడేస్తున్నాడు. దర్శకుడేమో, గాంధీగారు కర్ర పట్టుకుని నడవటం, బోసు ఉపన్యాసం యివ్వటం మొదలుపెట్టి ఏవేవో చూపిస్తూ భారత ప్రభుత్వ బహుమతికోసం, రాష్ట్రప్రభుత్వ సబ్సిడీకోసం నానా తంటాలూ పడుతున్నాడు.

## భ శుం

హీరోయిన్ అమెరికాలో చదివిందిట — అందుకని ఎప్పుడూ పాంట్, షర్టు మాత్రమే కడుతున్నది. వాళ్ళ నాన్న పెళ్ళి చేసుకోమంటే 'నో డాడీ' అంటోంది ముద్దుగా.

"మూతి సున్నాలాపెట్టి అంటున్నది చూశారా — అలా మూతి సున్నాలా పెడితే నా కిష్టం" అంటున్నాడు ప్రసాద్

ఆ పల్లెటూరుగాడ్ని నేను చేసుకోనంటే చేసుకోనంది హీరోయిన్ —

వాళ్ళ నాన్న గట్టిగా అరుస్తున్నాడు ఆ పిల్లమీద — ఈసారి మూతి సున్నాలా పెట్టకుండా మూతి ముడుచుకుని కూర్చుంది ఆ పిల్ల.

మృణాలిని వాళ్ళ అబ్బాయి మూడేళ్ల వాడు పెద్దగా అరుస్తున్నాడు — "ఈ సినిమా బాలే — ఇంటికి వెళదాం" అని —

"ష్ ఊరుకో కన్నాయిక్కడే బాగుంటుంది గోల చేయకు" అంటున్నది ఆవిడ

"కోతి — కోతి — అటు చూడవోయ్ బాలకృష్ణా" లీలాప్రసాద్ ఆ కుర్రాడికి చెబుతున్నాడు.

"ఏదీ... ఎక్కడా..." అంటున్నాడు వాడు.

తెరమీద హీరో కోతిగంతులు వేస్తున్నాడు — ప్రక్కనో పదిమంది లావాటి అమ్మాయిలను పెట్టుకుని —

"నిగ నిగలు — పిటపిటలు, కసి కసి, నీలోపలి అందాలు అంటూ సంస్కృతంలో పాడుతున్నాడేమిటీ — యిది తెలుగు సినిమా కాదా!" అంటున్నాడు మూర్తి.

"ఇంతకు ముందు తెలుగులో రెండర్థాల పాటలు వచ్చేవి — అలాంటి పాటలు వ్రాసిన వాళ్ళకి డాక్టరేట్లూ, పద్మశ్రీలు, ఆచార్య బిరుదులూ యిచ్చేసరికి, వాళ్ళు యింకా బరితెగించేసి యిప్పుడు ఒకటిన్నర అర్థం వచ్చే పాటలు వ్రాస్తున్నారు— యింకా కొన్ని సన్మానాలూ, వగైరాలూ జరిపించుకుని తర్వాత ఇక ఒకే ఒక అర్థం వచ్చే పాటలు వ్రాస్తారు అప్పుడుకాని తెలుగు సినిమాల్లోని సాహిత్యం చేరాల్సిన స్థాయికి చేరుకోదు!" కసిగా అన్నాడు ఎ టు జడ్ రావ్

అంటూనే లేచి బయటకు పోయాడు— "ఈ పాట అయిన తర్వాత కానీ హాల్లో అడుగు పెట్టనని" శపథం చేసి.

"వాడు బయటకు వెళ్ళింది అందుకు కాదు— వాళ్ళన్నయ్య, వదిన వెనక సీట్లో కూర్చున్నారు. వాళ్ళు చూడకుండా సిగరెట్టు లాగాలని బయటకు పోయాడు వాడు" రామకృష్ణ అన్నాడు

హీరోకి, హీరోయిన్‌కి పెళ్ళి జరిగి పోతున్నది తెరమీద

"మాంగల్యం తంతునా. ." అంటున్నాడు పురోహితుడు.

"తెలుగు సినిమాలన్నింటిలో అన్నాళ పురోహితుడు ఇతనే సుమా. ఇప్పటికి మూడు వందల పైగా తెలుగు సినిమాల్లో నటించాట్ట లీలా ప్రసాద్ అన్నాడు.

"దీని తర్వాత శోభనం సీను వస్తుందని నేను, రాదని మూర్తి వాదించుకుంటే, మధ్యలో ఏకీభవిస్తాన్ సుబ్బారావ్" అడిగాడు రామకృష్ణ

సుబ్బారావ్ ఏదో అనబోయినా ఏకీభవించే లోపలే, శోభనం సీను జరిగిపోతున్నది అమెరికా నుంచి వచ్చిన అమ్మాయి కనుక శోభనం పెళ్ళికూతురుకి పాంటు తొడిగాడు దర్శకుడు.

"ఈ చిత్రంలో సందేశం ఏమిటో తెలుసా" అడిగాడు లీలా ప్రసాద్.

"తెలీదు— నువ్వు చెప్పద్దు— చెప్పనక్కర్లేదు!" అన్నాడు చిదంబరం సీరియస్‌గా సినిమా చూస్తూ.

"పెద్దబాస్ సినిమా చూస్తున్నప్పుడు చిదంబరాన్ని డిస్టర్బ్ చేయకు. ఈచిత్రంలో సందేశం చెబుతాను. అమెరికాలో ఆడవాళ్ళ

శోభనం గదిలో పాంట్లు వేసుకుంటారని'' అన్నాడు రామకృష్ణ.

''శోభనాలు, అలాటివీ అమెరికాలో వుండవు బుజ్జీ— అద్దంకి లో ఉంటాయి'' మూర్తి.

ఆ పిల్లని చీర కట్టుకోమంటున్నాడు హీరో — ఆ అమ్మాయికి చేతకావటంలేదు. అతను ''భారత సంస్కృతి — దానియొక్క విశిష్టత'' అన్న అంశముపై మూడు పేజీల వ్యాసం చదువుతున్నాడు.

అప్పుడే హాల్లోకి మళ్ళీవచ్చిన ఎటు జడ్ రావ్ 'హా—నా ఖర్మమిలా కాలెను కదా' అని చింతించుచూ కుర్చీలో చేరగిలబడి కూర్చున్నాడు.

ఆ పిల్ల మళ్ళీ మూతి సున్నాలాపెట్టి, హీరో భుజాల చుట్టూ చేతులు వేసి, దగ్గరకు లాక్కుని, అతని కళ్ళల్లోకి గోముగా చూస్తూ, ప్రేమగా పిలిచింది.

హీరో ఆమెను చటుక్కున విదిలించి కొట్టాడు.

''ఏమయింది — బల్లిగానీ ఏమయినా పాకిందా అతని మీద'' మూర్తి.

హీరో కోపంగా అంటున్నాడు ''నువ్వు భారత స్త్రీవి—భర్తను పేరుపెట్టి పిలవటానికి సిగ్గులేదూ — నీకు నోరెలా వచ్చిందసలు'' అంటూ మొదలుపెట్టి ''భారత దేశంలోని మొగాడిభార్య, ఆమె విధులు — పతివ్రతా ధర్మములు'' అన్న అంశముపై సరి నాలుగు పేజీల వ్యాసం చదవటం మొదలుపెట్టాడు.

''ఖర్మ — ఇదేం సినిమా బాబూ—పారపాటున వచ్చాం !'' అంటున్నది అనుపమ.

''కొంచెం ప్రోగ్రెసివ్‌గా వుంటే, దేశం ఎక్కడ బాగుపడి చస్తుందో అని భయం మనవాళ్ళకి. చాదస్తం, మూఢనమ్మకాలూ, దేవుడి భయం, సనాతనత్వం, అంతా భారత సంస్కృతి పేరుతో రంగరించి రోజుకి మూడు ఆటలుగా జనానికి పట్టిస్తున్నాయి మన సినిమాలు. ప్రేక్షకులూ మూడువందల ఆటలూ ఆడించేసి శతదినోత్సవం చేయిస్తున్నారు. నిర్మాతలు, గొప్ప సెంటిమెంటల్ చిత్రం అని ఓపెన్‌గా ప్రచారం చేసుకుంటున్నారంటే, ప్రేక్షకుల మూఢత్వం మీద వాళ్ళకి ఎంత నమ్మకమో అర్థమవుతుంది'' కసిగా అన్నాడు ఎటు జడ్ రావ్.

''ష్... గోలచేయకు గురూ — సినిమా చూడనీ — డైలాగ్స్ వినపడివావటంలేదు'' విసుక్కున్నాడు చిదంబరం.

హీరోకి, హీరోయిన్‌కి ఏదో గొడవ వచ్చేసింది. వేరుపడిపోయారు.

''అమ్మయ్య సినిమాఅయిపోతుందేమో'' నిట్టూరుస్తూ అన్నాడు రావ్.

''అప్పుడేనా మళ్ళీ వాళ్ళిద్దరూ కలవాలి కదా...''

''అవునవును గ్రూప్ ఫొటో అదీ వుండాలికదా... తెలుగు సినిమా ! త్రీ ఛీర్స్ టు యు !'' కళ్ళు మూసుకున్నాడు ఎటు జడ్ రావ్.

''ఇంట్రవల్ అదీ వుండదా నాయనా !''


ఫోస్ఫోమిన్ ఐరన్®


కుటుంబం కోసం... ప్రేమానురాగం, సంతోషం, సంరక్షణ



మరి తన కోసం...

ఫోస్ఫోమిన్ ఐరన్

స్త్రీల కోసం...ప్రత్యేకంగా రూపొందించబడిన టానిక్




ఆరోగ్యకరమైన ఎర్రని రక్తకణాలను పెంపొందింప జేస్తుంది...శక్తిని తిరిగి ప్రసాదిస్తుంది, దారుఢ్యమును పెంపొందిస్తుంది, శరీరము యొక్క రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.

నియమానుసారంగా ఫోస్ఫోమిన్ ఐరన్ సేవించండి.

సారాభాయ్® నమ్మకమైన మందులకు పేరు

SARABHAI CHEMICALS

Shilpi sc 5/77 tel

# మాయాజాలం మణికట్టు




## మాయాదీప రహస్యం

మెజీషియన్ తాను రెండు చేతులలో రెండు వెలుగుతున్న కొవ్వొత్తులతో వేదికమీదకి వచ్చాడు.

ప్రేక్షకుల నుద్దేశించి నిలబడి, వున్న ట్లుండి ఒక చేతిలోని క్రొవ్వొత్తిని ఆర్పేశాడు!

వెంటనే వెలుగుతున్న క్రొవ్వొత్తిని, ఆరిన క్రొవ్వొత్తికి పైన కొద్ది దూరంలో వుంచి బిగ్గరగా "కమాన్ గో" అని అట్టహాసం చేశాడు. అంతే. ఇంకేముంది! ప్రేక్షకులు చూస్తుండగా వెలుగుతున్న క్రొవ్వొత్తి నుండి ఒక దీపం ఆర్పివేసిన క్రొవ్వొత్తిని చేరి క్రొవ్వొత్తి వెలిగింది. ప్రేక్షకులు ఆశ్చర్యంతో చప్పట్లుకొట్టారు.

అది చూడటానికి ఎంత వింతగావుందో రహస్యం అంత చిన్నది. ఈ ప్రదర్శనలో రెండు క్రొవ్వొత్తులూ కాసేపు వెలగనిచ్చి, ఒక దానిని ఆర్పివేసి, వెంటనే, వెలుగు



తున్న క్రొవ్వొత్తి దీపాన్ని ఆర్పి వేసిన క్రొవ్వొత్తి నుండి వచ్చే పొగ వరుసకి 3,4 అంగుళాల దూరంలో వుంచితే వెలుగుతున్న క్రొవ్వొత్తి నుండి ఒక దీపం పొగ వరుస ననుసరించి ఆరిన క్రొవ్వొత్తిని చేరి క్రొవ్వొత్తి వెలుగుతోంది. దీపం పయనించడం చూడటానికిచాలా వింతగాతోస్తుంది.

ఈ ప్రదర్శనలో క్రొవ్వొత్తులు నాణ్యమైనవి ఎన్నుకోవడం ముఖ్యం — తర్వాత వెలుగుతున్న క్రొవ్వొత్తిని ఆర్పి వేసిన క్రొవ్వొత్తి నుండి వచ్చే పొగ ననుసరించి మాత్రమే వుంచాలి. వేరే ఏవైపు వుంచినా దీపం పయనించదు. రెండు క్రొవ్వొత్తుల దూరం 3 నుండి 6 అంగుళాలు దాటి వుండకూడదు

ఈ ప్రదర్శనకి ముందు 4, 5 సార్లు ప్రాక్టీసు చేయడం మంచిది.

"కమాన్ గో!" అనే మాట పైముకి వాడితే మీ మాట విని దీపం పయనించి నట్టు ప్రేక్షకులు భావించి ప్రదర్శన మరింత రక్తికడుతుంది.

కాని ఒక విషయం — ఈ ఐటం ఒకే ప్రేక్షకులముందు ఒకసారికంటె ఎక్కువసార్లు చెయ్యొద్దు.

— భావరాజు కామేష్

---

వెనక కుర్చీలోంచి రాజు అరుస్తున్నాడు.

"ఉండదు — నేనే ఇంట్రవల్ వద్దని కంటిన్యుయస్‌గా చూపించమని అప్పుకుట్టన్ నాయర్‌తో చెప్పాను!" రామకృష్ణ.

"ఏంబాబూ — తలుపులు తీస్తేమేము పారిపోతామనా?" లీలాప్రసాద్.

"కాదు! ఈ మూడున్నర గంటల మార్నింగ్ ఆటవల్ల, వాడి మ్యాట్నీ షో దెబ్బతింటే, ఈ జన్మలో మనకి సినిమాలు వేయడు వీడు — అందుకని!" అన్నాడు రామకృష్ణ.

హీరోయిన్, దాదాపు హీరోను మరచి పోయింది హీరో మాత్రం రకరకాలుగా ఆమె వెంట పడుతున్నాడు.

"నువ్వంటే నా కిష్టంలేదు — ప్రేమ అసలేలేదు — పైగా అసహ్యం నీలో సంస్కారంలేదు — సభ్యతలేదు నీకూ, నాకూ పడదు కనుక నీదారి నీది — నా దారి నాది" అని చాలా సూటిగా అచ్చ తెలుగులో చెప్పిందా పిల్ల, అతనికి.

## భశుం

అతనికి మరి అర్థమవలేదో, అర్థం చేసుకునే వుదేశ్యమే లేదో, ఆమెను మాత్రం వదలటంలేదు విడాకులకు ఆమె ప్రయత్నించేస్తుంటే, ఆ లాయర్‌ని పొడు స్తానని బెదిరించాడు. 'ఛీ పో' అన్నా, దేబిరిస్తూ ఆమె వెంటపడ సాగాడు సందు దొరికినప్పుడల్లా "భార్యా భర్తలు, వారి అన్యోన్యత", "సంసారం—స్త్రీల బాధ్యత" మొదలైన విషయాలపై అనర్గళంగా మాట్లాడుతున్నాడు.

తర్వాత సినిమా చాలా వంకర్లూ, మలుపులూ తిరిగి, తిరిగీ, తిరిగీ, తిరిగీ— ఆ భార్యాభర్తల్నిద్దర్నీ కలిపింది ఆ భార్యా భర్తల మధ్య ఆనందం వుందో లేదో కానీ, ప్రేక్షకులకు మాత్రం ఆనందం కలిగింది

చివరకు అందరూ కలిసి నవ్వుకుంటున్నారు. దాన్నే 'గ్రూప్ ఫోటో సీన్' అంటారు తెలుగు సినిమాల్లో

"నేనో జోకు చెప్పనా, సినిమా అయి పోయిన ఈ శుభ సందర్భంలో" అన్నాడు లీలా ప్రసాద్.

"వద్దుబాబూ. అంతపని చేయకు. ఇప్పటికే ముఖం వాచింది!" అన్నాడు రావ్.

"జోకు నాది కాదు మా గుర్నాగార్లు ముళ్లపూడి—బాపూలది"

"అయితే చెప్పు—"

"ఓ తెలుగు సినిమా ఎన్నో మలుపులు తిరిగి, ప్రేక్షకుల ప్రాణాలుతీసి, తీసి, చివరకు సుఖాంతం అయిందట. చివరిగా 'శుభం' అని పడటానికి బదులు 'భశుం' అని పడిందట. విసుక్కుంటూ లేచిన ఒక పెద్దమనిషి "ఛీఛీ. ఇంత అవక తవక సినిమా నేనెప్పుడూ చూళ్లేదు!" అంటూ తుండుగుడ్డ దులుపు కొని భుజానేసుకుని చక్కాపోయాట్ట — అదీ కథ"

ఇదే 'భశుం' కథ.